క్లుప్తంగా

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

వేంసూరు: మండలంలోని లక్ష్మీనారాయణపురంలో కొలువుదీరియున్న శ్రీ సత్య అభయ ఆంజనేయస్వామి ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాత సేవ, స్వామివారికి అభిషేకం, తీరొక్క పూలతో విశేషాలంకరణ, సహస్రనామార్చన, హోమం, పూర్ణాహుతి, హనుమత్ కల్యాణ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్సనల్ సెక్రెటరి తొగరుచేడు భాస్కర శర్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షుడు మారగాని శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కె.రాందాసు స్వామి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రామాయణ సప్తాహ పూజలు

సత్తుపల్లిటౌన్: శ్రీరామాయణ సప్తాహ కార్యక్రమంలో భాగంగా శనివారం సత్తుపల్లిలో ప్రముఖ ప్రవచనకర్త నల్లాన్‌చక్రవర్తుల రామకృష్ణమాచార్య ఆధ్వర్యాన పూజలు నిర్వహించారు. రేజర్ల భక్తబృందంతో కోలాట కార్యక్రమం, దీపాలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీహెచ్ సీతారామానుజాచార్యులు, వేణుగోపాలాచార్యులు, జనార్ధనాచార్యులు, రామలక్ష్మణులు, బాల లీలాకృష్ణ, మందపాటి కేశవరెడ్డి, నాగారపు సుబ్బారావు, వెంకటేశ్వరరావు, శంకర్‌రావు, చైతన్య పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న బెజవాడ రవిబాబు

మధిర: పారిశుద్ధ్య కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి వెంకటేశ్వరరావుతో కలిసి ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను వివరించారు. సివిల్ ఆస్పత్రిలో పనిచేసే తమకు వేతనం రూ.15వేలకు గాను రూ.8వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, గత 8నెలలుగా పెండింగ్ వేతనాలను కాంట్రాక్టర్ చెల్లించడం లేదని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే త్వరలోనే ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

పామాయిల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలి

వేంసూరు: మండల పరిధిలోని కల్లురుగూడెంలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కోరుతూ.. కల్లురుగూడెం గ్రామస్తులు శనివారం తహసీల్దార్ ఎంఏ రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. సామూహిక పట్టా కలిగిన 42 ఎకరాల్లో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంపై హైకోర్టులో కేసు పెండింగ్ ఉండగా, ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఆయిల్ ఫెడ్ మేనేజర్ బాలకృష్ణ బోరు నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడం వల్ల దాని సమీపంలోని సాగునీటి చెరువు కాలుష్యమవుతుందన్నారు. అనుమతులు లేకుండా బోరు వేస్తున్న మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

కేసులు రద్దుచేయండి



పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న ఆదివాసీ గిరిజనులు

సత్తుపల్లిరూరల్: రుద్రాక్షపల్లి రెవెన్యూ పరిధిలోని పాతపట్టా భూముల్లో సాగు చేసుకుంటున్న ఆదివాసీ గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు పెట్టిన కేసును రద్దు చేయాలనిపోడుభూముల కమిటీ మండల అధ్యక్షుడు కూరం మహేంద్ర అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ గిరిజనులు గత రెండు రోజులుగా సాగు చేస్తున్న క్రమంలో సత్తుపల్లి పోలీసులతో ఫారెస్ట్ అధికారులు వచ్చి కేసు పెట్టారని వాపోయారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ తెలిపారు. మండల పరిధిలోని నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు బోళ్ల గోపిచంద్, రేణుక, శ్రీనివాస్, నాగేశ్వరరావు, విసీల, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనపై దృష్టి సారించాలి



నర్సింహాపురం ప్రాథమిక పాఠశాలలో వసతుల కల్పనపై సూచనలు చేస్తున్న కలెక్టర్ గౌతమ్

చింతకాని: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ.గౌతమ్ సూచించారు. మండలంలోని గాంధీనగర్‌కాలనీ, జగన్నాథపురం, మత్కేపల్లి, తిరుమలాపురం, నర్సింహాపురం, లచ్చగూడెంల్లోని పాఠశాలలను శనివారం పరిశీలించిన ఆయన తాగునీరు, విద్యుత్ సౌకర్యాలే కాక ప్రహరీ నిర్మాణంపై సూచనలు చేశారు.

తాగునీటి సమస్యలు తలెత్తవద్దు..

ఎండ తీవ్రత కారణంగా భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణాన గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి తాగునీటి కొరత, ప్రత్యామ్నాయాలపై ఆరా తీశారు. ఇక మత్కేపల్లి ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు డిజిటల్ బోధనను పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు డిజిటల్ విధానంలో బోధిస్తే పాఠాలు సులువుగా అర్థమవుతున్నందున ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. అలాగే, పందిళ్లపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సైతం తనిఖీ చేశారు. కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రమౌళి, ఆర్డీఓ గణేష్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ రామయ్య, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో రన్‌ఫర్ జీసస్



సత్తుపల్లిలో రన్‌ఫర్ జీసస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్/కల్లూరు: ఈస్టర్ పండుగ సందర్భంగా పట్టణంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన శనివారం రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా కల్లూరులో ఏఐసీసీ, ఎన్‌సీసీ, టీసీసీ మండల కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఎస్సై షాకీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 500 మంది క్రైస్తవులు పాల్గొని ఎన్ఎస్‌పీ నుంచి కల్లూరులోని కొత్తబస్టాండ్ వరకు రన్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవుల కోసం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. ఆ త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఏసు తిరిగి లేచాడని జయహో అంటూ క్రైస్తవులు, పాస్టర్లు పరుగులు తీశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడే అలవాల కరుణాకర్, మండల అధ్యక్షుడు పిల్లి రవికిరణ్, వైస్ చైర్మన్ సుజలరాణి, నిర్మలాదేవి, టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుదర్శనం, సామేలు, ఏసుదాసు, నిరీక్షణరావు, బేతంపూడి వరప్రసాద్, విజయ్‌కుమార్, శ్యామ్‌సన్, యాకోబు, మ్యాథ్యూస్, శ్రీనివాసరావు, యోబు, రాజా, ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు పి.ఎనోష్‌కుమార్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు డేవిడ్‌రాజు, మండల అధ్యక్షులు ఎబినేజర్, గౌరవ అధ్యక్షులు సంజీవరావు, తల్లాడ, పెనుబల్లి మండలాల అధ్యక్షుడే రాజు, క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం



పదవీ విరమణ పొందిన ఉద్యోగులతో డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లి: ఆర్టీసీలో 30 ఏళ్లకుపైగా సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల సేవలు అభినందనీయమని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం యు.రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ఉద్యోగ విరమణ పొందుతున్న డిప్యూటీ సూపరింటెండెంట్ ఒగ్గు దామోదర్‌రెడ్డి, దారా సర్వేశ్వరరావు, పత్తిపాటి రాములు, గుమ్మిడెల్లి లింగమూర్తి, బొర్రా నర్సింహారావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ విజయశ్రీ, ఎంఫ్ సాహితి, సీహెచ్‌వీకే రెడ్డి, బాలస్వామి, నాగరాజు, సుబ్బారావు, వీటీఓ ఆనంద్, సూపర్‌వైజర్ ఇజ్రాయిల్, వెంకటయ్య పాల్గొన్నారు.

ముప్వాకు అభినందనలు వెల్లువ



మువ్వా విజయబాబును సత్కరిస్తున్న మహిళలు

సత్తుపల్లి: టీఎస్‌ఈడబ్ల్యూ ఐడీసీ రాష్ట్ర చైర్మన్‌గా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నియమించిన డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు శనివారం సత్తుపల్లిలోని ఆయన నివాసానికి తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా పలువురు అభినందించారు. కార్యక్రమంలో మోతినేని రామకృష్ణ, వెంపాటి సతీష్, కిన్నెర రాంబాబు, సింగపోగు వెంకటేశ్వరరావు, జోగారావు, సాయి, మహేష్, సతీష్, నల్లగట్ల భాస్కర్ చౌదరి, నాగరాజు పాల్గొన్నారు.

తపస్సు కాల దీక్షలు విరమణ



లూర్దుమాతా చర్చిలో తపస్సుకాల దీక్ష విరమిస్తున్న క్రైస్తవులు

తల్లాడ: తల్లాడలో శనివారం ఏసు క్రీస్తు తపస్సు కాల దీక్షలను విరమించారు. తల్లాడ లూర్దుమాతా విచారణ పరిధిలో 200 మంది 41 రోజులు దీక్షలు చేపట్టారు. నియమ నిబంధనలను పాటించి చర్చిలో దీక్షలను విరమించారు. ఈ సందర్భంగా లూర్దుమాతా చర్చి ఫాదర్ అజయ్ జోష్ మాట్లాడుతూ.. పవిత్ర తపస్సు కాల దీక్షలు పాటించిన వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంచీస్, మరియన్న, మనోజ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని 33/11కేవి సబ్ స్టేషన్ పరిధిలోని టౌన్–2 ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శరత్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కళాభారతిరోడ్, అంబేడ్కర్‌నగర్, కల్పతరురోడ్, అవని వెంచర్, మహాత్మాగాంధీరోడ్, రామాలయంరోడ్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి



ఇంటిపన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ వేణు

వైరా: వైరా మున్సిపాలిటీ ప్రజలంతా సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని వైరా మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వేణు అన్నారు. శనివారం ఆయన మున్సిపాలిటీలోని పలు వార్డులలో పర్యటించి ఇంటి పన్నులు వసూలు చేశారు.

వాల్ రైటింగ్‌ను పరిశీలించిన కమిషనర్..

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల్లో వాల్ రైటింగ్‌లను శనివారం ఆయన పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మున్సిపాలిటీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో ముస్లింలు

కల్లూరు: కల్లూరు పట్టణంలోని మహ్మదీయ మసీదులో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం సత్తుపల్లి బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది పప్పుల రత్నాకర్ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌డీ సైదాలం, ఇర్షాద్, జాఫర్, మగ్బుల్, ఎస్‌కే కమ్లి, ఎండీ మున్నాఫ్ తదితరులు పాల్గొన్నారు.

జామే మసీదులో పండ్లు పంపిణీ

కారేపల్లి: రంజాన్ ఉపవాస దీక్షల్లో భాగంగా.. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌కు చెందిన ప్రముఖ దస్తావేజులేఖరి గంగరబోయిన యాదగిరి కారేపల్లి జామే మసీదులో పండ్లు, ఖర్జూరాలు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జామేమసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ మున్నీరుద్దీన్, ఉపాధ్యక్షులు షేక్ షఫీ, కార్యదర్శి ఎండీ యాకూబ్ అలీ, కమిటీ సభ్యులు మతీన్, తాజుద్దీన్, సాయిపూర్ణా, దూదిపాళ్ల భాస్కర్‌రావు, చిన్ని ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..

ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలు, కంప్యూటర్లు..



పాఠశాలలకు బెంచీలు వితరణ చేస్తున్న ఎస్‌బీఐ సిబ్బంది

కారేపల్లి: మండలంలోని పోలంపల్లి, భాగ్యనగర్, ఉసిరికాయలపల్లి, గుట్టకిందిగుంపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు కారేపల్లి ఎస్‌బీఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో.. ప్యూరిఫైడ్ వాటర్ మిషన్, కంప్యూటర్లు, బెంచీలు, టేబుళ్లు, కుర్చీలు, బుక్స్ ర్యాక్‌లను శనివారం వితరణగా అందజేశారు. కార్యక్రమానికి ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ విజయ్‌కుమార్, చీఫ్ మేనేజర్ రబవరణ్‌లు మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతలో భాగంగా.. ఎస్‌బీఐ సేవాకార్యక్రమాలను చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ గౌరవ్‌శుక్లా, డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్ రావు, హెచ్‌ఎం రాంబాబు, గ్రామకార్యదర్శులు కుమార్, రవికుమార్, సురేష్, మాజీ సర్పంచ్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైకు..



పాఠశాలకు మైక్‌సెట్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఏన్కూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991–92లో పదో చదివిన పూర్వ విద్యార్థులు రూ.10 వేల విలువైన మైకుసెట్‌ను వితరణగా ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు కుసుమరాజు రాఘవరావుకు శనివారం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండాబాబు, బాబు, చంద్రయ్య, శ్రీను, నర్సింహారావు పాల్గొన్నారు.

కార్యదర్శిని సస్పెండ్ చేయాలి



ఎంపీడీఓ రోజారాణితో మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

కొణిజర్ల: మండలంలోని ఆంజనాపురం గ్రామానికి చెందిన పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ భూక్యా ప్రసాద్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన పంచాయతీ కార్యదర్శి సురేష్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని కోరుతూ.. అన్ని కార్మిక సంఘాల నాయకులు శనివారం ఎంపీడీఓ రోజారాణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడారు. చేసిన పనికి వేతనం అడగటమే నేరంగా భావించి పంచాయతీ కార్యదర్శి కక్షపూరితంగా పనిలోకి రావద్దని వస్తే పోలీస్ కేసు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరింపులకు గురి చేశాడన్నారు. గిరిజనుడైన ప్రసాద్‌కు పని చేసిన వేతనం ఇవ్వకపోగా ఆత్మహత్యా యత్నానికి ప్రేరేపించిన కార్యదర్శిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల మండల నాయకులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

ఏన్కూరు: అర్హులైన ఓటర్లు అందరు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని జెడ్పీసీఈఓ బొగ్గుల నాగలక్ష్మీ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులు, సిబ్బందికి ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించలన్నారు. కులం, మతం, వర్గ విబేధాలు లేకుండ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవలన్నారు. ఓటర్లు చైతన్యం పొందలన్నారు. సివిజిల్ యాప్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సకినాల రమేష్, సూపరింటెండెంట్ కృష్ణపరమేష్ పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో..



బోనకల్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

బోనకల్: ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని వైరా ఏసీపీ రహమాన్ తెలిపారు. మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని.. లేనిచో చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మధిర సీఐ మధు, ఎస్సై మధుబాబు, సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణపై అధికారుల సర్వే

సాక్షి ఎఫెక్ట్..



పాయపూర్ పెద్ద చెరువులో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

కల్లూరురూరల్: మండలంలోని పాయపూర్ పెద్ద చెరువులో 51.7 ఎకరాల ముంపు భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా పట్టాలతో పాటుగా ధరణిలో నమోదు చేయించుకొని పాస్ పుస్తకాలు తీసుకున్న వైనంపై శుక్రవారం 'సాక్షి'పత్రికలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ మేరకు స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం శనివారం హుటాహుటిన పాయపూర్ వెళ్లి సర్వే నిర్వహించారు. జల వనరుల శాఖ డీఈ రత్నాకర్, ఆర్ఐ స్టాలిన్, సర్వేయర్ అశోక్, ఇతర సిబ్బందితో కలిసి పాయపూర్ పెద్ద చెరువుకు సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించారు. మళ్లీ ఒకసారి జాయింట్ సర్వే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక సర్వే చేసిన వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు తెలుస్తుంది. గత ఎనిమిది సంవత్సరాలుగా రైతుబంధుతో పాటుగా వ్యవసాయ రుణాలు పొందిన అక్రమార్కుల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి ప్రభుత్వ అధికారులు తీసుకెళ్లనున్నారు.

వరిపైరును పరిశీలించిన నాయకులు



పొలాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

తల్లాడ: వెంగన్నపేటలో వరి విత్తనాలతో నష్టపోయన రైతు పైరును శనివారం బీజేపీ నాయకులు పరిశీలించారు. తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామానికి చెందిన రైతు ఎక్కిరాల వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని సాయిరాం సీడ్స్ నందు హెచ్‌ఎంటీ వరి విత్తనాలు తీసుకొచ్చి ఎదజల్లే పద్ధతిలో.. వ్యవసాయాధికారుల సూచనలతో సాగు చేశాడు. పైరు ఏపుగా పెరిగనప్పటికీ ప్రస్తుతం ఈనే దశ వచ్చిన తరుణంలో మూడు నాలుగు రకాలుగా ఈనుతుంది. 2 ఎకరాలు సాగు చేసిన రైతు ఇప్పటి వరకు ఎకరానికి రూ.25 వేలు పెట్టుబడి పెట్టాడు. ఈ ఏడాది ఆ రైతుకు కనీసం పెట్టుబడులు కూడాద వచ్చే పరిస్థితి లేదని వాపోయాడు. దీంతో బీజేపీ నాయకులు రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాలనీ డిమాండ్ చేశారు. కంపెనీ దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు, ఎల్లంకి సుదాకర్, రైతులు ఎక్కిరా వెంకటేశ్వర్లు, దైత బాస్కర్‌రావు, తొండపు తులసయ్య, చందర్‌రావు, పువ్వాళ్ల నరసింహారావు, కొమ్మినేని వెంకటయ్య, బండారు వెంకటేశ్వర్లు, నంద్యాల రామారావు పాల్గొన్నారు.

పీఓ వెంకటాచారికి సత్కారం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ ఓసీ పీఓగా పని చేస్తూ కార్పొరేట్ ఎస్టేట్ విభాగానికి బదిలీపై వెళ్లిన పీఓ వెంకటాచారిని జేవీఆర్ ఓసీ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యాన శనివారం ఘనంగా సత్కరించారు. నూతన పీఓ ప్రహ్లాద్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ రామారావు, కిష్టారం పీఓ నర్సింహారావు, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాసు, ఐఎన్‌టీయూసీ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కొండబాల పరామర్శ

చింతకాని: చింతకాని గ్రామంలో ఇటీవల మరణించిన కూచిపూడి బాబారాణి కుటుంబాన్ని మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాబారాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేష్, రత్నాకర్, షేక్ జానిమియా, ఆకుల చంద్రయ్య, ఆకుల చంద్రయ్య, స్వర్ణ నాగేశ్వరరావు, పూనాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సండ్ర నివాళి

కల్లూరు: కల్లూరు పట్టణం బొమ్మరిల్లుకు చెందిన ప్రముఖ ల్యాబ్ టెక్నీషియన్ కొదమసింహం వంశీ(36) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వంశీ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఫోన్‌లో పరామర్శించి సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ రఘు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు రఘు, కృష్ణ, రామకృష్ణ, ఇస్మాయిల్, కమ్లి, ప్రసాద్, దుర్గాప్రసాద్, సందీప్, కాంగ్రెస్ నాయకులు చందర్‌రావు, ప్రభాకర్‌రావు, సత్యంబాబు, పీసీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్ ఉన్నారు.

నేస్తమా మరువకుమా

ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు



బావోద్వేగానికి గురవుతున్న విద్యార్థులు



పరీక్షలు ముగిసిన ఆనందంలో విద్యార్థులు

సత్తుపల్లిటౌన్: ఇంతకాలం కలిసి చదువుకున్నాం.. నేస్తమా.. మారువకుమా.. అంటూ పదో తరగతి విద్యార్థులు పాఠశాలలు, హాస్టళ్లను విడిచి వెళ్లేటప్పుడు బావోద్వేగానికి లోనయ్యారు. పదో తరగతి పరీక్షలు శనివారం ముగియటంతో విద్యార్థులు పాఠశాలలు, హాస్టళ్ల నుంచి ఇంటిబాట పట్టారు. స్నేహితుల నుంచి శ్లామ్‌బుక్స్ రాసుకోవటం, సెల్ఫీలు తీసుకోవటం.. కేరింతలు కొడుతూ సందడి చేసి స్నేహితులకు వీడ్కోలు పలికారు.

ముగిసిన అమ్మవార్ల జాతర



శ్రీఅంకమ్మ దేవాలయంలో చంద్రపట్నం నిర్వహిస్తున్న భక్తులు

ముదిగొండ: మండలంలోని కమలాపురంలో గత ఆరురోజులుగా జరుగుతున్న శ్రీఅంకమ్మ, శ్రీమహాలక్ష్మి, శ్రీమద్దిరావమ్మ, పెద్దమ్మతల్లి అమ్మవార్ల జాతర శనివారంతో ముగిసింది. ఆలయం ఆవరణలో శ్రీఅంకమ్మ, మద్దిరావమ్మల ఉత్సవ విగ్రహాలను ఉంచి చంద్రపట్నంతో రంగు రంగుల ముగ్గులు అద్ది అలంకరించారు. అమ్మవార్లకు పూజలు చేశారు. అయ్యగారిపల్లి, కమలాపురం గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొని ఉత్సవాలు నిర్వహించారు. చంద్రపట్నం, దివెన బండారు వసంతోత్సవము కార్యక్రమం నిర్వహించారు.